నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 సంచిక: 300 | సోమవారం,23 మార్చ్ 2026 | పేజీలు - 8 వెల : 3/-






# కాసులకు కటకట

వాస్తవ తెలంగాణ:

సమాజం ఎప్పటికప్పుడు అనూహ్య పరిణామాలకు వేదికవుతూ, ప్రజల జీవన విధానాన్ని మలచుకుంటూ ముందుకు సాగుతోంది. గత దశాబ్దం (2016–2026) ఈ దిశగా విశేషంగా నిలిచింది. ఒకప్పుడు పెళ్లిళ్లలో నగదు కొరత ప్రధాన సమస్యగా మారగా, ప్రస్తుతం గ్యాస్ కొరత కొత్త సవాలుగా ఎదురైంది. మధ్యలో కరోనా మహమ్మారి ప్రపంచాన్ని కుదిపేసి జీవన శైలిని పూర్తిగా మార్చేసింది. ఈ వరుస పరిణామాలు ప్రజల ఆర్థిక, సామాజిక వ్యవస్థలను తీవ్రంగా ప్రభావితం చేశాయి.

- దశాబ్ది కాలంలోనే ఎదురు దెబ్బలు
- కరోనా కాటకంతో స్తంభించిన జనజీవనం
- ఇప్పుడు యుద్ధ మేఘాలతో ఆయిల్‌కు కటకట
- వంటింటి గ్యాస్ సైతం మాయం
- జీవనాలపై వరుస ప్రభావాలు

8



### పెళ్లిళ్లపై ప్రభావితం..

ఇలా కోలుకుంటున్న సమయంలో 2020లో కరోనా మహమ్మారి ప్రపంచాన్ని అతలా కుతలం చేసింది. లాక్‌డౌన్‌లు, కర్ఫ్యూలు, సామాజిక దూరం వంటి నియమాలు పెళ్లిళ్లను సైతం ప్రభావితం చేశాయి.

# ఈ నెల 25న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నా : జీవన్ రెడ్డి



జగిత్యాల **వాస్తవ తెలంగాణ:** ఈ నెల 25 న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు జీవన్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాజకీయాల్లో, ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి మాట్లాడుతూ .... అవమానాలు భరిస్తూ కాంగ్రెస్‌లో ఉండలేనంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 25వ తేదీన తన రాజకీయ భవిష్యత్ నిర్ణయం ఉంటుందని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈరోజు (ఆదివారం) జగిత్యాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా తనతో నడిచిన కార్యకర్తలు, సన్నిహితులు సూచనలు ఇవ్వాలని కోరారు. జగిత్యాలలోని బండారు గార్డెన్‌లో 25 న తన ముఖ్య నేతలతో సమావేశమై ఓ నిర్ణయం తీసుకుంటానని చెప్పుకొచ్చారు. పార్టీలో కొనసాగలేనని.. ఈ క్షోభ భరించలేనని అన్నారు. పార్టీలో తనకు గౌరవం లేదని తెలిపారు. తనకు అన్యాయం చేసిన వారిలో సిఎం రేవంత్ రెడ్డి కూడా ఒకరని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి వల్ల తన గౌరవానికి భంగం కలిగిందన్నారు. తనకు రేవంత్ అంటే గౌరవం ఉన్నా.. తన సమస్యకు పరిష్కారం ఆయన దగ్గర కూడా లేదని తెలిపారు. పదిమంది ఎమ్మెల్యేలను పార్టీ వ్యవహారాలకు దూరం పెట్టగలరా..? అని ప్రశ్నించారు. మేడిగడ్డను రిపేర్ చేసే బాధ్యత లేదా..? అని నిలదీశారు. రైతాంగం సాగు నీటికి ఇబ్బంది పడుతోందని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.

# 45 రోజుల్లో 9 వేల కోట్లు...





**వాస్తవ తెలంగాణ:** సిద్దిపేట జిల్లా నర్మేటలో సీఎం రేవంత్ రైతు భరోసా నిధులు విడుదల చేశారు. సిద్దిపేట జిల్లా పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు సీఎం. రైతును రాజు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, రైతుల పథకాలని అమలు చేస్తున్నామని తెలిపారు.పంటలకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ కూడా ఇస్తున్నామని వెల్లడించారు. 70 లక్షల మందికి రైతు భరోసా నిధులు జమ చేస్తున్నామని తెలిపారు. 45 రోజుల్లో రూ, 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. సిద్దిపేట జిల్లా సభలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతినెలా రైతుల కోసం రూ. 2535 కోట్లు ఖర్చు చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతినెల రూ. 5535 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రైతుల కోసం రూ. 1.30వేల కోట్లు ఖర్చు చేస్తున్నమని ప్రకటించారు. నేను ఏ నియోజకవర్గంపై ఈ వివక్ష చూపించను వివక్ష ఉంటే ఈ ఫ్యాక్టరీని కొడంగల్ కు తరలించే వానీ కానీ అలా చేయలేదని అన్నారు. 119 నియోజకవర్గాన్ని సమానంగా చూస్తామన్నారు. ఎన్నికలున్నప్పుడే రాజకీయాలు తర్వాత అభివృద్ధికి అంకితం అవుదామని తెలిపారు. ప్రతిపక్ష పార్టీ సమస్యలు తీసుకువచ్చిన పరిష్కరిస్తామని వెల్లడించారు. ఖు=, ఖజ=, హరీశ్ రావుతో భిన్నాభిప్రాయాలు ఉండవచ్చు కానీ ఆ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం కూడా పనిచేస్తానని తెలిపారు. కానీ బీఆర్ఎస్ వివక్షత చూపిస్తుంది. 2014 నుంచి 2023 మధ్య కొడంగల్ కు ఎన్ని నిధులు ఇచ్చారని ప్రశ్నించారు. అభివృద్ధికి అడ్డం పడుకుంటే ఆగుతామా సీఎంగా సిద్దిపేటకు రాలేదా అన్నారు. వచ్చే ఎన్నికల్లో సిద్దిపేట నుంచి ఎమ్మెల్యేని గెలిపించండి మంత్రిని చేస్తానని హామీ ఇచ్చారు. మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి పంట సాగులో తెలంగాణ దేశంలో అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు. రూ. 750 కోట్లతో నిర్మించిన ఫామ్ యిల్ ఫ్యాక్టరీని ప్రారంభించారు. 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ పండించిన ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. పంట మార్పిడికి రైతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. పంట మార్పిడితో రైతులకు మంచి ధర వచ్చేలా కేంద్రంతో మాట్లాడతామని అన్నారు. మిల్లెట్స్ ఆకుకూరలు ఫామ్ యిల్ సాగుపై రైతులు దృష్టి పెట్టాలని, ఫామ్ యిల్ సాగు లాభసాటి వ్యవసాయం.. రైతుల ఆదాయం పెరుగుతుందన్నారు. ప్రతి పంచాయతీ అంకాపూర్ అభివృద్ధి చెందాలి. ప్రతి రైతు కారు కొనుక్కునేలా ఆదాయం పెంచుకోవాలని పేర్కొన్నారు. అలాగే కొడంగల్ లోను ఫామ్ యిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని తెలిపారు. రాష్ట్రంలో పాండే ప్రతి గింజ బంగారు తెలంగాణలో భాగస్వామ్యం చేస్తుందని వెల్లడించారు. ఆర్గానిక్ ఫుడ్స్ మిల్లెట్స్ కి ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. తెలంగాణలో మహిళకు పెద్దపీట వేస్తుందని సీఎం తెలిపారు. అందుకే మహిళల పేరుతోనే అన్ని సంక్షేమ పథకాలు అములు చేస్తున్నామని తెలిపారు. 2034 కి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తామన్నారు. పిల్లలను ప్రైవేటు స్కూల్లో చదివించాలని మోనుకొవాలి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాలు, రాగి జావ, పౌష్టికాహారం అందిస్తున్నాం. సాంకేతిక నైపుణ్యం ఉన్న విద్యావైపు విద్యార్థులు మారాలన్నారు. ూజ లో చదువుకుంటున్న విద్యార్థులకు రూ. 2 వేల స్టైఫండ్ ఇస్తున్నాం, ప్రతిభ ఉంటే ప్రపంచం మీకు తలవంచుతుందన్నారు.

# ప్రధాని మోడీకి అరుదైన ఘనత




**వాస్తవ తెలంగాణ:** ప్రధాని నరేంద్ర మోదీ అరుదైన ఘనత సాధించారు. దేశంలో సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా వ్యవహరించిన సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డును ప్రధాని మోదీ అధిగమించి కొత్త రికార్డును సొంతం చేసుకున్నారు. సీఎంగా 8,930 రోజుల పాటు సేవలందించిన రికార్డు పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉండేది. మార్చి 22 నాటికి గుజరాత్ సీఎంగా, దేశ ప్రధానిగా ప్రభుత్వాధినేత హోదాల్లో నరేంద్ర మోదీ 8,931 పనిదినాలను పూర్తి చేశారు. దీంతో చామ్లింగ్ రికార్డు బద్దలైంది. మంత్రి లోకేష్ దేశ ప్రధాని సాధించిన ఈ చారిత్రాత్మక మైలురాయిపై అభినందనలు తెలిపారు. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా సేవలందించడం గొప్ప విషయమని, ఇది ఆయన కృషి, పట్టుదల, ప్రజల పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి దిశగా ఆయన తీసుకున్న నిర్ణయాలు భారతదేశాన్ని మరింత బలంగా నిలబెట్టాయని అన్నారు. ఈ అరుదైన ఘట్టం సందర్భంగా ప్రధాని మోదీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని నాయకత్వంలో దేశం మరింత పురోగమించాలని ఆకాంక్షించారు.

# విమానం దిగుతూ తడబడిన ట్రంప్..!



అమెరికా : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై మరోసారిచర్చ ప్రారంభమైంది. ఎయిర్ ఫోర్స్ వన్ లో ఆయన ఫ్లోరిడాకు చేరుకున్నారు. ఈ క్రమంలో రెయిలింగ్ పట్టుకొని విమానం దిగుతూ కన్పించారు. మధ్యలో ఆగుతూ, తడబడుతూ, జాగ్రత్తగా నడుస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కాగా.. దీనికి ముందు రోజు ఓ కార్యక్రమానికి సంబంధించిన వీడియో కూడా తాజాగా వైరల్ అవుతుంది. అందులో ట్రంప్ కుర్చీలో కూర్చునేందుకు ఇబ్బంది పడినట్లుగా కన్పిస్తోంది. ఈ వీడియోలపై కొందరు నెగెటివ్ కామెంట్లు పెడుతుండగా, మరికొందరు ఇది సాధారణమైన విషయమేనని అంటున్నారు.

# సీఎం రేవంత్ పై విమర్శలు..



**వాస్తవ తెలంగాణ:** అబద్ధాల పునాదులపై రేవంత్ రాజకీయాలు చేస్తున్నారని దాసోజ్ శ్రావణ్ కుమార్ ఆరోపించారు. రాష్ట్ర అప్పుల విషయంలో కేసీఆర్‌పై సీఎం రేవంత్ దుష్ప్రచారం చేశారని అన్నారు. అసెంబ్లీలో సీఎంగా అబద్ధాలు మాట్లాడితే ఏమి చేయాలో ప్రజలే నిర్ణయిస్తారని దాసోజ్ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలపై మాజీ మంత్రి కేటీఆర్ ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెడతారని, ఈ బిల్లుకు సభ్యులు మద్దతు ఇవ్వాలని దాసోజ్ శ్రావణ్ కుమార్ కోరారు.

# సత్యనారాయణ కాలనీ కొత్తా కమిటీ ఏర్పాటు అధ్యక్షులు గుండా రంగా రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగరాజు



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం డివిజన్ లో సత్యనారాయణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, =వస్త్రం-1389/2014,(2026-27--2027 -28 )నూతనంగా ఎన్నుకొన్న కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా.... గుండ రంగారెడ్డి ప్రధాన కార్యదర్శి.. కాకర్ల నాగరాజు కోశాధికారి. ఎం డి.గౌస్ మియా ఉపాధ్యక్షులుగా.. వెంకటేశ్వర్లు, పుండరీకం నవీన రెడ్డి ,సంయుక్త కార్యదర్శులుగా... అలివేణి, విశ్వనాథ్, రవికాంత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ... హంస, సాయికుమార్ గౌడ్, కావేరి కార్యనిర్వహక సభ్యులు..... చిరంజీవి, ఉపేందర్ రెడ్డి, మానస .గౌరవ అధ్యక్షులుగా బి . రేద్యనాయక్ ని ఎన్నో కోవడం జరిగింది ముఖ్య సలహా దార్లు...... 1ఎల్లయ్యా 2మధుసూదన్ రెడ్డి 3సివిల్ టెక్ వెంగల మధుసుధాన్ 4లక్కీ శ్రీనివాస్ రెడ్డి 5రామకృష్ణ నాయక్ ఇట్టి ఎన్నికలను జి. మధు సుధన్ రెడ్డి రిటైర్డ్ టీచర్ ఎన్నికల అధికారి వ్యహరించినారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం లో కాలనీ పెద్దలు, శ్రీయోభిలాషులు, అంతరెడ్డి మాజీ కౌన్సిలర్ ,, జంగా రెడ్డి టీడీపీ నాయకులు, పి. శ్రీనివాస్ రెడ్డి, ఎల్లయ్య,, సురేందర్ రెడ్డి బీజేపీ నాయకులు, భిక్షపతి శ్రీనివాస్ నగర్ కాలనీ అధ్యక్షులు , సివిల్ టెక్ మధు, సత్యనారాయణ కాలనీ మాజీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మరియు కాలనీమహిళలు వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావును మర్యాదపూర్వకంగా కలిసిన ఆకుల సతీష్ సభ్యులు



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** బిజెపి నాయకులు ఆకుల సతీష్, వారి సభ్యులతో కలిసి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా పార్టీ కార్యకలాపాలపై ముఖ్యమైన చర్చలు జరిగాయి.ఈ భేటీలో ముఖ్యంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, స్థానిక స్థాయిలో కార్యకర్తల చురుకుదనం పెంపు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించబడింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, గత కొంతకాలంగా తాము పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నప్పటికీ, ఇకపై పార్టీ కోసం పూర్తి స్థాయిలో కృషి చేయాలనే సంకల్పంతో ఈ భేటీ నిర్వహించినట్లు తెలిపారు. కుత్బుల్లాపూర్ ప్రాంతంలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి తాము కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. అలాగే పార్టీ నాయకత్వం నుండి తగిన మార్గదర్శకం, అవకాశాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా మేడ్చల్ అర్బన్ జిల్లా ఇన్‌చార్జి మల్లారెడ్డి తో చర్చించి, తిరిగి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేందుకు సహకరించాలని రాష్ట్ర అధ్యక్షులను విజ్ఞప్తి చేశారు. స్థానిక కార్యకర్తలను సమన్వయం చేసి పార్టీ బలాన్ని పెంచేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దీనిపై స్పందించిన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, విషయాన్ని సానుకూలంగా పరిగణిస్తున్నామని తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి మల్లారెడ్డి తో చర్చించి, పార్టీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలనుకునే ప్రతి కార్యకర్తకు అవకాశాలు కల్పించడం బీజేపీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ భేటీతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలు మరింత వేగం పుంజుకుంటాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పులి బాలరాం, కంది శ్రీరాములు, భీమరాజ్, అరుణ్ రావు, సువాసిని శక్తి, కవితా రెడ్డి, హరీష్ నాయుడు, మాధవులు, లానా, రమేష్ వేముల, వేణు గౌడ్, కవిత, సుహాసిని, అరుణ్ రావు మురళి, నల్ల జై శంకర్ గౌడ్, అంకం సతీష్, పాండు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# యువత ఆన్లైన్ బెట్టింగ్లకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ 95 వ వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ను ఈరోజు సదాశిపేట డిగ్రీ కళాశాల మైదానంలో క్రికెట్ టోర్నమెంటును ప్రారంభిస్తున్నాను పట్టణ సీఐ వెంకటేశం సార్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ ఆద్య హాస్పిటల్ డాక్టర్ హరీష్ రెడ్డి అనంతరం సిఐ వెంకటేష్ మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి ఆత్మస్థైర్యాన్ని కొనసాగిస్తూ తమ యొక్క ప్రతిభను చాటాలి డివైఎఫ్ఐ యువజన సంగం ఇలాంటి కీడా పోటీలు యువకులకునిర్వహిస్తున్నందుకు అభినందిస్తున్నాం యువత ఆన్లైన్ బెట్టింగ్లకు దూరంగా ఉండాలి సేవా దృక్పథం నీ అలవాటు చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం శ్రీకాంత్ డివైఎఫ్ఐ సుదాసిపేట పట్టణ అధ్యక్షులు ఆర్గనైజర్ మహేష్ చిన్న సాయి వెంకట్ మహేష్ నవీన్ నయుం విక్రమ్ మిగతా టీములు క్రీడాకారులు పాల్గొన్నారు

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**పవిత్ర రంజాన్ పండుగ మత సామరస్యానికి నిలువుటద్దమని పటాన్‌చెరు ఎమ్మెల్యే జిఎంఆర్ గారు తెలిపారు. శనివారం ముగిసిన రంజాన్ వేడుకల సందర్భంగా ఆదివారం గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ గారు ఆధ్వర్యంలో మైనారిటీ సోదరులు ఎమ్మెల్యే జిఎంఆర్ గారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే గారు వారికి ఆత్మీయంగా అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన ఉపవాస దీక్షలు, ప్రార్థనలు మనిషిలో సహనం, దాతృత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ముస్లిం సోదరులతో కలిసి పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో సుఖశాంతులు నెలకొని, సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ పరస్పర గౌరవంతో సోదరభావంతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ హుస్సేన్, తుపాకుల రాజు, ఆంజనేయులు, ఫయాజ్, హర్షద్, సర్వర్, ముస్తఫా, జహీర్, ఫిరోజ్, షఫీ మైనారిటీ సోదరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనంతారంలో ఘనంగా నల్ల పోచమ్మ తల్లి బోనాల జాతర - ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం గ్రామంలో నిర్వహించిన శ్రీ నల్ల పోచమ్మ తల్లి బోనాలు, జాతర మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ అమ్మవారి కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.జాతర సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని బోనాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. గుమ్మడిద మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య,సర్పంచ్ కొమ్ము శీను, మాజీ సర్పంచ్ దీపా నరేందర్ రెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షులు భాస్కర్, ఉప సర్పంచ్ యాదిరెడ్డి, సాయి రెడ్డి, భాస్కర్ గౌడ్, జింక రమేష్,నాయకులు గోపాల్, దేవేందర్ రెడ్డి, రమేష్, సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, సాయి గౌడ్, లక్ష్మణ్, రమణ,ఈశ్వరయ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఐలాపూర్ మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**అమీన్పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:** అమీన్పూర్ డివిజన్ పరిధిలోని ఐలాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ సర్పంచులు మల్లేష్, భాస్కర్ గౌడ్, కృష్ణ, సీనియర్ నాయకులు సత్యనారాయణ, రుశ్వంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ మరియు నూతన పవర్ బోర్ వెల్ లను ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**వాస్తవ తెలంగాణా కంటోన్మెంట్ /.**కంటోన్మెంట్ నిర్మాణ బాటలో భాగంగా నియోజకవర్గం లోని వార్డు 7 గన్ రాక్ టీచర్స్ కాలనీ లో ఇటీవల పర్యటించిన సందర్భంలో కాలనీ వాసులు తమ పార్క్ ను అభివృద్ధి చేసి, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, తాగునీటి ఇబ్బందులు తొలగడానికి పవర్ బోర్ వెల్ వేయించాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే అంచనాలు తయారు చేయించి, కంటోన్మెంట్ బోర్డు నుండి అనుమతులు తీసుకుని రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఓపెన్ జిమ్, నూతన పవర్ బోర్ వెల్ వేయించారు ఆదివారం ఎమ్మెల్యే శ్రీగణేష్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వాటిని ప్రారంభించారు . ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ పార్క్ ను అభివృద్ధి చేసి, ఓపెన్ జిమ్, నూతన పవర్ బోర్ వెల్ లను ఏర్పాటు చేయించినందుకు ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ వాసులు అందరూ కలిసి మెలిసి ఆనందంగా ఉండాలని, అందరూ కలిసి అభివృద్ధి చెందాలని, నవ కంటోన్మెంట్ నిర్మాణ బాట చేపట్టిందే సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించడానికని, ఇది తన బాధ్యత అని, మీ ఆశీస్సులు ఎల్లవేళలా ఇలాగే తనపై ఉండాలని వారితో చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళి ముదిరాజ్ నాగినేని సరిత రంగా రవీందర్ గుప్తా, కాలనీ వాసులు నవీన్ , ప్రభు, అశోక్, గోకుల్, జూడ్ తదితరులు పాల్గొన్నారు

# భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లితండ్రులదీ: బిఆర్ఎస్ ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్ ...



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**ఆదివారం 132 - జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జీడిమెట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఢిల్లీ గ్లోబల్ స్కూల్ వారి మొదటి బ్రాంచ్ ని బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్కూల్ ప్రాంగణాన్ని పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న విద్యా సదుపాయాలపై నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సౌకర్యాలు కలిగిన విద్యాసంస్థలు సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లితండ్రులది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, విద్యాసంస్థ డైరెక్టర్లు --- పేట నాగూర్ బాబు, శశికాంత్ శర్మ, పేట దివ్య భారతి, మరియు రేఖ శర్మ బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కాలే నాగేష్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, గొరిగే బాలప్ప, తోకల నాగేశ్ రెడ్డి, ఎల్లా గౌడ్, కాలే గణేష్, అడప శేషు, స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు..

# ఎం.ఎన్ రెడ్డి నగర్ ఫేస్-1 సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గెలిచిన



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి ఎం.ఎన్ రెడ్డి నగర్ ఫేస్-1 లో నూతనంగా జరిగిన కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో కాలనీ అధ్యక్షులుగా ఎన్నికైన సూదుల సంపత్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి గా ఎన్.రవీందర్ గౌడ్ ,వర్కింగ్ జనరల్ సెక్రటరీ పరమేశ్వర్ గౌడ్ మరియి క్యాషియర్ కరుణాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి నూతన కమిటీ కాలని అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలనీ కాలనీ నూతన కమిటీ సభ్యుల ను కోరిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి. ఈ కార్యక్రమం లో బాపి రెడ్డి,రాజు,శివ కృష్ణ,నరేంద్ర మోహన్,బాల్ రెడ్డి,భాగ్యరాజ్,నారాయణ రాజు,పాండు చారీ,సత్యా రామ్,శ్రీనివాస్,బిక్షపతి గౌడ్,విజయ్ కుమార్,రవి ముదిరాజ్,ప్రతాప్ రెడ్డి,శివ రామ కృష్ణా,శ్రీనివాస్ రెడ్డి,నాగేశ్వర్ రావు,మునిశ్వరయ్య,రాంరెడ్డి,ప్రసాద్,లక్ష్మణ్,వెంకటేష్,నంద కిషోర్, రామకృష్ణ,వెంకట్ రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురి ఆహ్వాన పత్రికలు మరియు వివిధ సమస్యలపై ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించిన కూన శ్రీశైలం గౌడ్ ....



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ నివాసం ( షాపూర్ నగర్) లో వివిధ సమస్యలపై వచ్చిన స్థానిక నియోజకవర్గ ప్రజల నుండి వారి వినతులను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్నింటిని తక్షణమే పరిష్కరించారు.... అదేవిధంగా రంజాన్ పండగ పురస్కరించుకొని నియోజకవర్గానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు శ్రీశైలం గౌడ్ నివాసానికి పెద్ద సంఖ్యలో విచ్చేసి వారికి ఒకరికొకరు ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు...

# ఘాట్కేసర్ సర్కిల్ కార్యకర్తల శిక్షణ తరగతులులో పాల్గొన్నా నాగారం బీజేపీ నాయకులు..



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ బీజేపీ నాయకులు ఘాట్కేసర్ సర్కిల్ లో ఆర్, వి,కె. పాఠశాలలో కార్యకర్తల శిక్షణ తరగతులులో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగారం బీజేపీ కార్యదర్శి లు ,మామిడి జంగారెడ్డి, పోతాం శెట్టి వెంకటేశ్ పటేల్,ఉపాధ్యక్షులు , కర్ర వెంకటేష్ పటేల్, బీజేపీ సీనియర్ నాయకులు తడిసిన సూర్యశేఖర్ రెడ్డి,జూపల్లి నరేష్ , వాళ్ళల శ్రీనివాస్,సిస్టర్ శ్రీను, శ్రీనివాస్ ముద్రగణం, మరియు బిజెపి కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కల్యాణానికి రారండి.. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని ఈనెల 25 తేదీ నుండి 29వ తేదీ వరకు పటాన్చెరు డివిజన్ పరిధిలోని శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆదివారం ఉదయం దేవాలయం ఆవరణలో పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు ఆవిష్కరించారు. దశాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రజలు, భక్తుల సహకారంతో ప్రతి ఏటా ఐదు రోజుల పాటు వేద మంత్రోచ్ఛరణాల మధ్య భక్తుల జయ జయ ధ్వనాలతో స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 27వ తేదీన వేలాది మంది భక్తుల సమక్షంలో అభిజిత్ లగ్న సుముహూర్తమున శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఐదు రోజులపాటు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు భక్తులందరూ భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాలను దిగ్విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అర్చక స్వామి నరసింహచార్యులు, సీనియర్ నాయకులు కుమార్ యాదవ్, పృథ్వీరాజ్, అశోక్, వెంకటేష్, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నల్ల పోచమ్మ తల్లికి పూజలు




**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో నల్ల పోచమ్మ తల్లికి ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ నర్సంపల్లి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు కలిసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా కార్యక్రమానికి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హుస్సేన్, మద్ది శేఖర్ రెడ్డి, యువకులు, పార్టీ నాయకులు, సీకేజీ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగం పట్ల పాలకుల మాటలన్నీ నీటి మూటలే తేల్చిన తెలంగాణ బడ్జెట్



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)** విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని పదే పదే చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఈ బడ్జెట్లో 8.2 శాతం మాత్రమే కేటాయించి ఈ రాష్ట్ర ప్రజలను మళ్లీ ఒకసారి నిరాశ పరిచిందని, ప్రభుత్వ నిరంకుశ వైఖరి ని నిరసిస్తూ ఈ నెల 24న కలెక్టరెట్ ఎదుట ఆందోళన చేపడుతున్నట్లు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్)మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొంగోటి యాదగిరి, పి. వెంకట్రామి రెడ్డి లు పిలుపునిచ్చారు. ఆదివారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నట్లుగా విద్యారంగానికి 20 శాతం గానీ, తెలంగాణ విద్యా కమిషన్ సూచించినట్లు 18 శాతం గాని, కనీసం కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టో లో ప్రకటించినట్లుగా 15 శాతం కూడా బడ్జెట్ లో ప్రకటించక పోవడం వలన ప్రభుత్వ మాటలకు చేతలకు పొంతన లేదని అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో ప్రైమరీ తరగతుల నిర్వహణ, విద్యార్థుల కిట్, బ్రేక్ ఫాస్ట్ పథకాలను ఈ విద్యా సంవత్సరం నుండి ప్రవేశపెట్టడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఇంత తక్కువ బడ్జెట్ల్ కారణంగా పథకాలు ప్రకటనలకే పరిమితం అయ్యే ప్రమాదం లేకపోలేదన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్, స్కిల్ యూనివర్సిటీ లాంటివి మాట మాటకు పేర్కొనే ముఖ్యమంత్రి ఇంత తక్కువ బడ్జెట్ లో వాటిని ఏ విధంగా అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యారంగ కేటాయింపులపై పున:పరిశీలన చేసి మానవ వనరుల అభివృద్ధికి కీలక పాత్ర పోషించే విద్యారంగానికి అధిక బడ్జెట్ కనీసం 15 శాతం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. బడ్జెట్ లో విద్యారంగానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఈ నెల 24 న జిల్లా కలెక్టరెట్ ఎదుట చేపట్టే ఆందోళన కార్యక్రమం లో ఉపాధ్యాయులు పెద్దఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

# వీరశైవ లింగయత్ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి వాసారం శ్రీనివాస్ కుమారుడి బసవ దేవార్షన్ నూతన వస్త్రధారణ కార్యక్రమం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంవీరశైవ లింగాయత్ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పాసారం శ్రీనివాస్ కుమారుడు బసవ దేవాన్ష నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ రాష్ట్ర నాయకులు అడికే జగదీశ్వర్, బద్రీనాథ్, శ్రీశైలం, రిటైర్డ్ ఎమ్మార్వోల సంఘం మాజీ అధ్యక్షులు శివప్రసాద్, జిల్లా నలహాదారులు అన్మిశెట్టి జయప్రకాష్,సదాశివపేట పట్టణ అధ్యక్షులు గందిగారాజు, జిల్లా కోశాధికారి సంతోష్ పాటిల్, బత్తుల శ్రీనివాస్, యువజన అధ్యక్షులు బుగ్గనగారి మల్లికార్జున్ మున్సిపల్ కౌన్సిలర్ నాయకోటి నవీన్,పట్లోళ్ల శేఖర్, శంకర్, మధు శేఖర్, సిదర్ కేర్ సతీష్, శాంతి కుమారు రాజ్ కుమార్ శ్రీనివాస్ హైదరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సజ్జనార్ మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా వీరసేవ సమాజం మాజీ ప్రధాన కార్యదర్శి సన్ శెట్టి జయప్రకాష్ సదాశిపేట నిరసేవ లింగయ్య సమాజం అధ్యక్షులు గందిగారాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఘనంగా మహా స్వామి జన్మదిన వేడుకలు తంగేడి పల్లి ఆశ్రమంలో

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలంలో ని తంగేడి పల్లి



గ్రామం లో ప్రసిద్ధిగాశీచిన జంగమయ్య గుట్ట కోటి బిల్వం లింగేశ్వర మఠం ఆశ్రమంలో శ్రీశ్రీ శివయోగి శివచారి మహాస్వామి 31 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఈ సందర్భంగా జిల్లా నాలుమూలాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు ఒక ప్రకటనలో కోరారు ఈ జన్మదిన సందర్భంగా శ్రీ ఆధ్యా హాస్పిటల్ ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు.

# సమస్యలకు నిలయం పిల్లికోట్టల్ డబుల్ బెడ్రూమ్స్

**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతిరిది( ఆంజనేయులు)** మెదక్ పట్టణంలోని 12వ వార్డు పిల్లికోట్టల్లోని డబుల్ బెడ్రూమ్స్ కాలనీ సమస్యలకు నిలయంగా మారిందని సమస్యల పరిష్కారం కోసం మార్చి 24 న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యం అడివయ్య తెలిపారు. మార్చి 1 నుండి 24 వరకు స్థానిక సమస్యలపై జరుగుతున్న క్యాంపెయిన్లో భాగంగా సిపిఎం మెదక్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు సిపిఎం ప్రతినిధి బృందం పిల్లికోట్టల్లోని డబుల్ బెడ్ రూమ్స్ కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యం అడివయ్య మాట్లాడుతూ జిల్లా కేంద్ర పట్టణమైన మెదక్ మునిపాలిటీ సమస్యలకు నిలయంగా మారిందని అన్నారు. పిల్లికోట్టల్లోని డబుల్ బెడ్ రూవ్స్ కాలనీలో 1060 మంది పేదలు నివాసముంటున్నారని తెలిపారు.4 ఏండ్ల క్రితం ఇండ్లు కేటాయించినప్పటికి మౌలిక సౌకర్యాలు కల్పించడానికి అధికారులు ఎందుకు ఆలోచించడం లేదని అన్నారు. సమస్యల నడుమప్రజలు నివాసం ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ లేదన్నారు. సీసీ రోడ్స్ సౌకర్యం లేనందుకు వర్ష కాలంలో తీవ్ర ఇబ్బంది పెడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు.ఇండ్ల మద్యల ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పేరిగిపోయినయని, రాత్రి సమయాల్లో ఖీడపురుగులు ఇండ్లలోకి వస్తున్నాయని తెలిపారు. మంచినీటి కొరత తీవ్రంగా ఉందని అన్నారు. 20 నిముషాలు మాత్రమే మంచినీళ్లు సరఫరా చేస్తున్నారని అన్నారు. మంచినీటి సౌకర్యం కోసం వేసిన బోర్ చెడిపోయి సంవత్సరం అవుతున్న



రిపేర్ చేయించలేదని అన్నారు. 56వ బ్లాక్లో మంచినీటి సరఫరా లేదని అన్నారు. ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూమ్స్ నాసిరకంగా ఉన్నాయని, పెచ్చులు ఉడిపోతున్నాయని తెలిపారు. అనేక ఇండ్లు వర్షానికి స్లాబ్స్ నుండి నీళ్లు కారుతున్నాయని తెలిపారు. 4 ట్రాన్స్ఫార్మర్స్ ఉన్నాయని వాటి చుట్టూ కంచెలు నిర్మించకపోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్స్ కాలనిలోని సమస్యలపై అధికారులకు పిర్యాదు చేసిన ఎందుకకు పట్టించుకోవడం లేదని అన్నారు. డబుల్ బెడ్ రూమ్స్ కాలనీలో పార్క్ అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కాలనీలో ప్రత్యేకంగా సామూహిక కమ్యూనిటీ హాల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్స్ మంజూరు అయినా వారికీ ఇప్పటి వరకు ఎందుకు ఇండ్లు కేటాయించలేదని అన్నారు. డబుల్ బెడ్ రూమ్స్ కాలనీ అభివృద్ధి కోసం మునిపాలిటీ నిధుల నుండి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం మార్చి 24 న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు సిపిఎం జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్స్ కాలనీ అభివృద్ధి పట్ల మున్సిపల్ అధికారులకు చిత్తశుద్ధి లేదన్నారు. రోడ్స్ కనీసం క్లిన్ చేయడం లేదని, రోడ్లపై చెత్త పేరుకుపోతున్న మున్సిపల్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని అన్నారు. వాటర్ ట్యాంక్ వద్ద పిచ్చిమొక్కలు పేరిగిపోయినయని వాటిని ఎందుకు తొలగించడం లేదని అన్నారు. కాలానిలో అనేక మంది అసంఘటితకార్మికులు నివాసం ఉంటున్నారని అన్నారు. అనేక బ్లాక్స్ నిర్మాణం దశలోనే ఉన్నాయని వాటి నిర్మాణం పూర్తి చేసి పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మెదక్ పట్టణ కమిటీ కన్వీనర్ జె సంతోష్ కుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అజయ్ కుమార్, సిపిఎం నాయకులు షౌకత్, వెంకట్, యాదగిరి డబుల్ బెడ్ రూవ్స్ కాలనీ వాసులు మహమ్మద్ ఆఫ్జల్,మహబూబ్ ఖాన్, మంగ్లీ,హైదర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పేదలను కార్మికులను గాలికొదిలేసిన రాష్ట్ర బడ్జెట్

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** రాష్ట్ర బడ్జెట్లో సంక్షేమ రంగాలకు నిధుల కోతకు నిరసనగా షాపూర్ నగర్ లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ఈ కార్యక్రమంలో పాల్గొన్నా కీలుకాని లక్ష్మణ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో సంక్షేమ రంగాలకు ప్రభుత్వం కోత పెట్టింది. ప్రభుత్వం ప్రతిపాదిత బడ్జెట్ను సవరించి ఆయా తరగతులకు న్యాయం చేయాలని.రూ.3, 24,233 కోట్లతో రాష్ట్ర బడ్జెట్ను ఆర్థికమంత్రి ప్రవేశపెట్టారని 2025-26లో బడ్జెట్లో రూ.3,04,000 కోట్లకు పైగా ప్రతిపాదన పెట్టి దాదాపు రూ.26వేల కోట్లు ఖర్చు పెట్టలేదని



ఈ బడ్జెట్ కూడా అదే విధంగా ఉందని ఆరు గ్యారెంటీల అమలుకు ఎలాంటి నిర్దిష్టమైన ప్రతిపాదనలు లేవని పేర్కొన్నారు.రైతు భరోసా కు రూ. 25 వేల కోట్లు అవసరముంటే,రూ.18 వేల కోట్లు మాత్రమే ప్రతిపాదించారని మహాలక్ష్మి పథకానికి మహిళలకు రూ.2,500 ఊసే లేదని తెలిపారు.రాష్ట్రంలో 30 లక్షల కుటుంబాలకుపైగా ఇండ్లు లేనివారుంటే,ఈ బడ్జెట్లో కేవలం రూ.5,500 కోట్లు మాత్రమే ప్రతిపాదన చేశారని తెలిపారు.గృహ నిర్మాణానికి గతం కంటే కూడా ప్రస్తుత బడ్జెట్లో 1,344 కోట్లు కోత పెట్టారూ.విద్యుత్ రంగానికి రూ.326 కోట్లు తగ్గించారనీ, మైనారిటీల,వెనుకబడిన తరగతుల, గిరిజనుల సంక్షేమానికి కేటాయింపులు లేవని ఎస్సీ,ఎస్టీలకు గత ప్రభుత్వం దళిత బంధు కింద రూ.10లక్షల చొప్పున ఇస్తామనగా,కాంగ్రెస్ ప్రభుత్వం రూ.12 లక్షలు ఇస్తామని చెప్పిందని కానీ..బడ్జెట్లో కనీసం ఆ ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఉపాధి.నిరుద్యోగ భృతి ప్రస్తావన లేదనీ.

విద్యా.వైద్యం ప్రయివేటీకరణను అరికట్టాలంటే నిధులు కేటాయింపులు చేసి ప్రభుత్వ రంగంలో దీన్ని బలపరచాలని కానీ నిధులు నామ మాత్రంగా పెంచినట్టుగా చూయించారూ వాస్తవానికి విద్యా,వైద్యాన్ని ప్రయివేటీకరణ నుంచి అరికట్టడానికి అవి ఏమాత్రం సరిపోవని, నిధులు పెంచాలని అన్నారువిద్యా,వైద్యం,ఉపాధి అవకాశాలు మెరుగుపడడానికి,దళిత,గిరిజన, బలహీన వర్గాల,మైనారిటీల సంక్షేమానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పసుల అంజయ్య శ్రీశైలం స్వాతి యాదవ రెడ్డి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈ బడ్జెట్ మొత్తం మోసపూరితమైన బడ్జెట్...

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్పై జిహెచ్ఎంసి డివిజన్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ , నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సోమేష్ యాదవ్ ఆదివారం షాపూర్ నగర్ లోని భాస్కర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఘాటుగా స్పందించరు ఈ బడ్జెట్ను పూర్తిగా మోసపూరితమైనదిగా ఖండించారు. ఈ సందర్భంగా పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ,"ఈ బడ్జెట్ మొత్తం మోసపూరితమైన బడ్జెట్... తెలంగాణను తిరోగమనంలోకి నెట్టే బడ్జెట్'' అని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు, 11 డిక్లరేషన్లు అన్నీ అమలు కాలేదని,ఇది అంకెల గారడీ కాదు --- అంకెలను మార్చి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని విమర్శించారు. ఈ బడ్జెట్లో పేదలు, రైతులు, మహిళలకు ఎలాంటి న్యాయం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా పెంపుపై స్పష్టత ఇవ్వకపోవడం, ?12,000 హామీపై సందిగ్ధత కొనసాగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మహిళలకు నెలకు ?2500 ఇస్తామని చెప్పి అమలు చేయకపోవడం, 'తులం బంగారం' పేరుతో మోసం చేయడం జరిగిందని విమర్శించారు. యువతకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఆ హామీని ప్రభుత్వం నిలబెట్టుకోలేకపోయిందని అన్నారు. దళితులకు



అంబేద్కర్ అభయ హస్తం కింద ?12 లక్షల హామీని పూర్తిగా విస్మరించారని,ఆ పథకానికి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం ద్రోహమని మండిపడ్డారు. సోమేష్ యాదవ్ మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని,కేవలం ?12,511 కోట్లు మాత్రమే కేటాయించడం బాధాకరమని తెలిపారు. ప్రతి సంవత్సరం ?20 వేల కోట్లు ఇస్తామని చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఉద్యోగులు, పెన్షనర్లపై కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిందని, పీఆర్సీపై ప్రస్తావన లేకపోవడం, డీఏలు పెండింగ్లో ఉండటం,పెన్షనర్ల బకాయిలపై స్పష్టత లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఫీజు రీయింబర్స్మెంట్, ఇళ్ల నిర్మాణం వంటి అంశాలపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని అన్నారు. హైదరాబాద్కు సరైన కేటాయింపులు చేయకపోవడం,తాగునీటి సమస్యపై ప్రస్తావన లేకపోవడం కూడా ఈ బడ్జెట్ వైఫల్యమేనని విమర్శించారు. మొత్తంగా ఈ బడ్జెట్ మహిళలు, రైతులు, యువత, బలహీన వర్గాలందరినీ మోసం చేసినదని, ఇది డొల్ల -- గోల్మాల్ బడ్జెట్ అని ఆయన స్పష్టం చేశారు. చివరగా ప్రజలను మోసం చేసే ఈ బడ్జెట్ను తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని జిహెచ్ఎంసి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ తెలిపారు. ఈ సమావేశంలో తాటి రవికుమార్ , ముకుందరావు , డేవిడ్ మరియు వినయ్ పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధి కొరకు సంక్షేమ సంఘాలు చురుకుగా పనిచేయాలి : బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ..



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** ఎం.ఎన్. రెడ్డి నగర్ కాలనీ ఫేజ్--1 వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన లెటర్ హెడ్ ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ...ఆదివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయ వద్ద ఎం.ఎన్.రెడ్డి నగర్ కాలనీ ఫేస్ -1 వెల్ఫేర్ అసోసియేషన్ వారి నూతన లెటర్ ప్యాడ్ ని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... కాలనీల అభివృద్ధిలో వెల్ఫేర్ అసోసియేషన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రజల సమస్యలను సమిష్టిగా పరిష్కరించేందుకు మరియు కాలనీ అభివృద్ధి కోసం ఇటువంటి సంఘాలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సంపత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, ట్రెజరర్ కరుణాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బిక్షపతి విజయ్, వర్కింగ్ జనరల్ సెక్రెటరీ పరమేశ్వర్, అడ్వైజర్ సత్య రామ్, రవి, శ్రీనివాస్, నాగేశ్వరరావు, ప్రసాద్, ప్రతాప్ రెడ్డి, రామిరెడ్డి, బాబి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి : బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ....



**దుండిగల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....** ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ హెచ్ఎంటి ఎంప్లాయిస్ కో–ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన మినీ కమ్యూనిటీ హాల్ మరియు స్వాగత తోరణ నిర్మాణ పనులకు బిఆర్ఎస్ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కాలనీల అభివృద్ధికి, ప్రజల సామాజిక కార్యక్రమాలకు కమ్యూనిటీ హాళ్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. సొసైటీ సభ్యులు సమిష్టిగా ముందుకు వచ్చి ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని, భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, మాజీ కౌన్సిలర్లు శంబిపూర్ కృష్ణ, జక్కుల కృష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి,జక్కుల శ్రీనివాస్, మాదాస్ వెంకటేష్ అనంతస్వామి, శంకర్ నాయక్, నాగరాజు, సుధాకర్ రెడ్డి,భరత్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ప్రెసిడెంట్ ఎండి అంజాద్ షాహిన్ వైస్ ప్రెసిడెంట్ టీవీ సత్యనారాయణ సెక్రటరీ పండరీ ట్రెజరర్ వికాస్ కుమార్, డైరెక్టర్లు తులసి దాస్, కళావతి, దివ్య జ్యోతి, అనంత రాములు, శ్రీశైలం మురళి గౌడ్, మల్లేశం, సూర్యప్రకాష్, పి.ఏ. చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళికలో 17 వ రోజు సందర్భంగా "స్వచ్ఛ్ సండే -- సరస్సుల శుభ్రత

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** ఆదివారం గాజులరామారం సర్కిల్ పరిధిలో 99 రోజుల ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళికలో 17 వ రోజు సందర్భంగా "స్వచ్ఛ్ సండే -- సరస్సుల శుభ్రత కార్యక్రమం"ను ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమం సరస్సు లో ఉన్న చెత్తను తొలగించడం మరియు పరిసరాలను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడం పై దృష్టి పెట్టింది.ఈ కార్యక్రమం గాజులరామారం పరిధిలోని బంధం చెరువు, చిన్న బంధం, కల్మాని కుంట, చిత్తల్ చెరువు వంటి పలు సరస్సుల లో నిర్వహించి శానిటైజర్ సిబ్బందితో కలిసి చెత్తను తీసివేసి సరస్సులను శుభ్రపరచడం జరిగింది.ఈ కార్యక్రమానికి గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (రాజీవి)నిఖిల్ రెడ్డి హాజరయ్యారు. రిసోర్స్ పర్సన్స్ (ఫ్రాం), శానిటేషన్ సిబ్బంది మరియు ప్రజలు మరియు సంబంధిత అధికారులు పాల్గొని పరిశుభ్రత మరియు ఆరోగ్య పరిరక్షణ చర్యలను సమర్థవంతంగా అమలు చేశారు.అదేవిధంగా, గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో ఆస్తి పన్ను కార్యక్రమం కూడా నిర్వహించబడింది.





# భగత్ సింగ్ 95 వ వర్ధంతిని పురస్కరించుకొని DYFIఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల మైదానంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్ సింగ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌కు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉత్సాహపరుస్తూ, యువత క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మంచి క్రమశిక్షణను పెంపొందించుకోవాలని సూచించారు.ఫైనల్ మ్యాచ్ ఎంతో ఉత్కంఠభరితంగా సాగగా, పాల్గొన్న జట్ల క్రీడా నైపుణ్యాన్ని ఆయన అభినందించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు విజేత జట్టుకు ట్రోఫీ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పరాజిత జట్టును కూడా ప్రోత్సహిస్తూ భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రదర్శన ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ 11 టీమ్ పై ఖూ మైత్రి టీమ్ వారు 7 రన్స్ తేడాతోని విజయం సాధించారు. ఇట్టి కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యం, సిటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్, 11 వార్డు కౌన్సిలర్ వైద్యం పవన్, పద్మశాలి నాయకుడు బామిని రవికుమార్, ఆధ్య హాస్పిటల్ అధినేత హరీష్ రెడ్డి పాల్గొన్నారు. ఉఫీ× జిల్లా కార్యదర్శి అనిల్ ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారందరికి ప్రతేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఊసు కారాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముజుబ్ మాస్టర్ ఆలమీన్ స్కూల్ కరస్పాండెంట్ ఎంఏ ఘని, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్ డివైఎఫ్ఐ నాయకులు మహేష్ చిన్న నవీన్ వెంకట్ రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరం -- కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజ కవర్గంలోని



బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, 128 డివిజన్ చింతల్ పరిధికి చెందిన చంద్రనగర్ వాసులు పి. నాగేష్, బి. అశోక్ గౌడ్, అలాగే మల్లంపేట్‌కు చెందిన సి. అంజు అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీరు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించారు.వారి విజ్ఞప్తికి వెంటనే స్పందించిన హన్మంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో సీఎం సహాయనిధి ఎల్ ఓ సి ద్వారా సి. అంజుకు రూ. 2,75,000, సీఎం రిలీఫ్ ఫండ్ () ద్వారా పి. నాగేష్‌కు రూ. 60,000, బి. అశోక్ గౌడ్‌కు రూ. 22,500 ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ఈ మంజూరు పత్రాలను ఆదివారం బాచుపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా. అవిజే జేమ్స్, బండి శ్యామ్ గౌడ్, సిద్దనోల సంజీవ రెడ్డి, పందరి రావు, మైసిగారి శ్రీనివాస్, కప్ప సుబ్బా రెడ్డి, గణేష్, కొలన్ జీవన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బల్ రెడ్డి, అక్కినబోయిన సాధు యాదవ్, భాస్కర్ రెడ్డి, అదిరెడ్డి, శ్రీనివాస్ ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





### పెళ్లిళ్లపై ప్రభావితం..

ఇలా కోలుకుంటున్న సమయంలో 2020లో కరోనా మహమ్మారి ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది. లాక్‌డౌన్‌లు, కర్ఫ్యూలు, సామాజిక దూరం వంటి నియమాలు పెళ్లిళ్లను సైతం ప్రభావితం చేశాయి. వందల సంఖ్యలో జరిగే వేడుకలు కేవలం కొద్దిమంది మధ్యనే నిర్వహించాల్సి వచ్చింది. పెళ్లిళ్లు సాధారణ కార్యక్రమాలుగా మారిపోయాయి. ఖర్చులు తగ్గినప్పటికీ ఆనందోత్సాహాలు కూడా తగ్గిపోయాయి. కరోనా ప్రభావం ప్రజల జీవనశైలిని శాశ్వతంగా మార్చేసింది.

# కాసులకు కటకట

- దశాబ్ది కాలంలోనే ఎదురు దెబ్బలు
- కరోనా కాటకంతో స్తంభించిన జనజీవనం
- ఇప్పుడు యుద్ధ మేఘాలతో ఆయిల్‌కు కటకట
- వంటింటి గ్యాస్ సైతం మాయం
- జీవనాలపై వరుస ప్రభావాలు



సమాజం ఎప్పటికప్పుడు అనూహ్య పరిణామాలకు వేదికవుతూ, ప్రజల జీవన విధానాన్ని మలచుకుంటూ ముందుకు సాగుతోంది. గత దశాబ్దం (2016–2026) ఈ దిశగా విశేషంగా నిలిచింది. ఒకప్పుడు పెళ్లిళ్లలో నగదు కొరత ప్రధాన సమస్యగా మారగా, ప్రస్తుతం గ్యాస్ కొరత కొత్త సవాలుగా ఎదురైంది. మధ్యలో కరోనా మహమ్మారి ప్రపంచాన్ని కుదిపేసి జీవన శైలిని పూర్తిగా మార్చేసింది. ఈ వరుస పరిణామాలు ప్రజల ఆర్థిక, సామాజిక వ్యవస్థలను తీవ్రంగా ప్రభావితం చేశాయి. 2016లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పెద్ద నోట్ల రద్దు నిర్ణయం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఒక్కసారిగా నగదు లావాదేవీలు నిలిచిపోవడంతో సాధారణ ప్రజలు మాత్రమే కాదు, పెళ్లిళ్లకు సిద్ధమవుతున్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పెళ్లిళ్లకు అవసరమైన ఖర్చులు నిర్వహించడానికి నగదు అందుబాటులో లేకపోవడంతో చాలామంది అప్పులు చేయాల్సి వచ్చింది. కొందరు వేడుకలను వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అప్పట్లో "పెళ్లి అంటే క్యాష్" అనే భావన పూర్తిగా కుదేలైంది. అదే సమయంలో డిజిటల్ చెల్లింపులు ప్రాచుర్యంలోకి రావడం ప్రారంభమైంది. కానీ గ్రామీణ ప్రాంతాల్లో, మధ్య తరగతి కుటుంబాల్లో నగదు కొరత తీవ్రంగా అనిపించింది. పెళ్లిళ్లకు వచ్చే అతిథులకు నగదు కానుకలు ఇవ్వడం కష్టమై, సంప్రదాయాలకు కూడా విఘాతం కలిగింది.

### ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధంతో..

ఇప్పుడు 2026లో పరిస్థితి మరో కోణంలో మారింది. గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు, ముఖ్యంగా ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు పెరగడంతో అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరిగాయి. దీని ప్రభావం దేశీయంగా గ్యాస్ సరఫరాపై పడింది. ముఖ్యంగా పెళ్లిళ్ల సీజన్‌లో గ్యాస్ వినియోగం అధికంగా ఉండటంతో కొరత తీవ్రంగా కనిపిస్తోంది.

### పెరిగిన ఖర్చులు..

పెళ్లిళ్లలో వంట కార్యక్రమాలు కీలకం. పెద్ద ఎత్తున వంటలు చేయడానికి ఎల్పీజీ సిలిండర్లు అవసరం అవుతాయి. కానీ ప్రస్తుతం గ్యాస్ ధరలు పెరగడం, సరఫరాలో ఆలస్యం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఫంక్షన్ హాళ్లు, క్యాటరింగ్ నిర్వాహకులు ముందుగానే బుకింగ్ చేసుకున్నప్పటికీ గ్యాస్ లభ్యతపై అనిశ్చితి నెలకొంది. దీంతో పెళ్లిళ్ల ఖర్చులు మరింత పెరిగాయి.మరోవైపు, గ్యాస్ కొరత కారణంగా కొందరు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. వుడ్ ఫైరింగ్, ఎలక్ట్రిక్ పరికరాల వినియోగం పెరుగుతున్నప్పటికీ అవి పూర్తిస్థాయి పరిష్కారంగా మారలేకపోతున్నాయి.చిన్న కుటుంబాలు, తక్కువ మంది అతిథులతో వేడుకలు నిర్వహించే దిశగా ఆలోచనలు పెరుగుతున్నాయి.

### ఇంధన ధరలు పెరిగే అవకాశం..

దశాబ్ద కాలంలో జరిగిన ఈ పరిణామాలు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తున్నాయి. సమాజం ఎంత వేగంగా మారుతుందో, అనూహ్య సంఘటనలు ప్రజల జీవితాలను ఎంతగా ప్రభావితం చేస్తాయో ఈ కాలం స్పష్టంగా చూపించింది. ఒకప్పుడు క్యాష్ సమస్యగా నిలిస్తే, ఇప్పుడు గ్యాస్ సమస్యగా మారింది. మధ్యలో కరోనా మహమ్మారి ప్రజలను ఇంటికే పరిమితం చేసింది.ప్రస్తుత పరిస్థితుల్లో సాధారణ ప్రజల నుంచి సంపన్నుల వరకు అందరూ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారు. గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత పెరిగితే ఇంధన ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది మరింతగా జీవన వ్యయాలను పెంచే ప్రమాదం ఉంది.మొత్తానికి 2016 నుంచి 2026 వరకు గడిచిన ఈ దశాబ్దం అనేక పాఠాలను నేర్పింది. పరిస్థితులకు అనుగుణంగా మారడం,ప్రత్యామ్నాయాలను అన్వేషించడం, ఆర్థిక ప్రణాళికను మెరుగుపరచుకోవడం ఎంత ముఖ్యమో ప్రజలు గ్రహించారు. ఇక ముందు ఏ మార్పులు వస్తాయో తెలియకపోయినా, వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలనే అవగాహన మాత్రం పెరిగిందని చెప్పుకోవచ్చు.



# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అంకెల గారిడితో తెలంగాణా ప్రజల బతుకులు ఆగమగమం.... ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిరసన..




**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం ఉప్పల్ నియోజక వర్గం బి అర్ ఎస్ పార్టీ 2026 సంవత్సరానికి సంబంధించిన తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ పై ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అద్వర్యం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏఎస్ రావు నాగర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో తీవ్రంగా నిరసన తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ మొత్తంగా సుమారు రూ. 3.25 లక్షల కోట్లు బడ్జెట్ పై అయినప్పటికీ, రాష్ట్రంలో 56% జనాభా కలిగిన బీసీ వర్గాలకు కేవలం రూ. 12,511 కోట్లు మాత్రమే కేటాయించడం తీవ్ర నిరాశకు గురిచేసింది. ఇది మొత్తం బడ్జెట్‌లో సుమారు 3.8% మాత్రమే ఉండడం గమనార్హం. బీసీల అభివృద్ధికి తగిన స్థాయిలో నిధులు కేటాయించకపోవడమే కాకుండా, అత్యంత కీలకమైన బీసీ సబ్ ప్లాన్‌ను ఈ బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం తీవ్ర ఆక్షేపణీయ విషయం. ఇది బీసీ వర్గాల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోంది. అని ఉప్పల్ బి అర్ ఎస్ పార్టీ నాయకులు సంతోష్ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, నిరుద్యోగ యువతకు ఎంతో ఆశాజనకంగా భావించిన జాబ్ క్యాలెండర్‌ను కూడా ఈ బడ్జెట్‌లో ప్రకటించకపోవడం యువతలో తీవ్ర నిరాశను కలిగించింది. ఎన్నికల సమయంలో 42% బీసీ రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఆ అంశాన్ని ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. గురుకుల పాఠశాలల్లో కనీస వసతులు కూడా లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు ఈ బడ్జెట్‌లో స్పష్టమైన చర్యలు లేకపోవడం విద్యా రంగానికి దెబ్బతీస్తోంది. బి అర్ ఎస్ పార్టీ నాయకులు బన్నల ప్రవీణ్ అన్నారు. రైతు కూలీలు, చిన్న మరియు మధ్య తరగతి రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించినట్లు ఈ బడ్జెట్ కనిపిస్తోంది. అలాగే, దళిత బంధు పథకంలో రూ. 10 లక్షల బదులు రూ. 12 లక్షలు ఇస్తామని చెప్పి ఆ హామీని అమలు చేయకపోవడం కూడా ప్రభుత్వంపై విశ్వాసాన్ని దెబ్బతీస్తోంది అని. బిఅర్ఎస్ పార్టీ నాయకులు శేఖర్ సాయి జేన్ ప్రభుత్వన్నీ దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో, ఈ బడ్జెట్‌ను బీసీ వ్యతిరేక బడ్జెట్‌గా బీసీ సమాజం అభివర్ణిస్తోంది. తెలంగాణలో ఉన్న సుమారు రెండున్నర కోట్ల బీసీలు, ఉద్యోగస్తులు, మేధావులు, విద్యార్థులు ఈ బడ్జెట్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రభుదాస్ మరియు బిఅర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, ఉద్యమ నేతలు,బీసీ, ఎస్సి, ఎస్టి, మైనార్టీ, విద్యార్థి, ఉద్యోగ సంఘాల నేతలు తీవ్రంగా మీడియముఖంగా రాష్ట్ర బడ్జెట్ ను వ్యతిరేకించారు.

# మస్జిద్ - ఈ - మహమ్మదీయ సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ...




**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి జిహెచ్ఎంసి దుండిగల్ సర్కిల్ పరిధి టు బిహెచ్ కే సముదాయం వద్ద గల మస్జిద్ ను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో మతసామరస్యం వెల్లివిరియాలని, అందరూ కలిసికట్టుగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, శంభీపూర్ క్రిష్ణ, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, పాక్స్ మాజీ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు శ్రీనివాస్ గౌడ్, మస్జిద్ కమిటీ సభ్యులు, 2 బిహెచ్కె సముదాయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపినా పరమేశ్వర్ రెడ్డి..



మేడ్చల్ జిల్లా కాప్ర మండలం ఈ పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, ఏ ఎస్ రావు నగర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీజ్ ఉప్పల్ మైనారిటీ కాంగ్రెస్ నాయకులు అస్లాం పలువురు ముస్లిం స్నేహితుల గృహాలను సందర్శించి, వారి ఆనందాల్లో భాగస్వాములయ్యారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, భూపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, టిల్లు యాదవ్, లింగం, ప్రవీణ్, భాష,చౌదరి, పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో దివ్యాంగుల సంక్షేమానికి నిధులు ఎక్కడ




**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దివ్యాంగుల సంక్షేమానికి తగిన నిధులు కేటాయించలేదని కుత్బుల్లాపూర్ దివ్యాంగుల సోషల్ సర్వీసెస్ అధ్యక్షుడు కే. అశోక్ చారి తీవ్రంగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో ఇప్పటికే అనేక సమస్యలను ఎదుర్కొంటున్న దివ్యాంగులకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉన్నప్పటికీ, తాజా బడ్జెట్‌లో వారి కోసం స్పష్టమైన నిధుల కేటాయింపు కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. దివ్యాంగుల విద్య, వైద్యం, ఉపాధి, పునరావాసం వంటి కీలక రంగాలకు ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం అభివృద్ధి పేరుతో పలు రంగాలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించినప్పటికీ, దివ్యాంగుల సంక్షేమాన్ని పక్కన పెట్టడం సరైంది కాదన్నారు. అదేవిధంగా, దివ్యాంగులకు పెన్షన్ పెంపు, సహాయక పరికరాల పంపిణీ, స్వయం ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక పథకాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, దివ్యాంగుల కోసం ప్రత్యేక నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వం మరింత బాధ్యతతో వ్యవహరించాలని కే. అశోక్ చారి కోరారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794